# భారతదేశంలో సమకాలీన విద్యా దృక్పథాలు

## పర్యావరణ విద్య

1. ప్రపంచ పర్యావరణ అభివృద్ధిసంఘం ఉమ్మడి భవిష్యత్తు అనే నివేదికను ప్రచురించిన సంవత్సరం?

జ. 1987

2. ప్రజలు పర్యావరణానికి సంబంధించిన సమస్యలకు పరిష్కార మార్గాలను ఎలా తెలుసుకుంటారు?

జ. పర్యావరణ విద్య ద్వారా

3. ఏటా ప్రతి రాష్ట్రంలో ఎన్ని చెట్లు నాటే కార్యక్రమం చేపడుతున్నారు?

జ. లక్షకు పైగా

4. సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిన సంవత్సరం?

జ. 2005

5. ప్రజలకు మంచి ఆరోగ్యంతో నాణ్యమైన జీవితాన్ని గడపడానికి సహాయపడేది?

జ. పర్యావరణ విద్య

6. నేషనల్ యాంటీ పొల్యూషన్ లా ఏర్పరిచిన దేశం?

జ. జపాన్

7. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ ప్లానింగ్ కో-ఆర్డినేషన్‌ను ప్రారంభించిన సంవత్సరం?

జ. 1972

## అర్థశాస్త్రం

13. మానవుని భౌతిక శ్రేయస్సు ఏ అంశాలపై ఆధారపడి ఉంటుందో ఆ అంశాల పరిశీలనే అర్థ శాస్త్రం అని భావించినవారు?

జ. మార్షల్

14. మూలధనాన్ని మూలధన వస్తువులుగా, మానవ మూలధనంగా, సామాజిక లేదా ఉమ్మడి మూలధనంగా వర్గీకరించినవారు?

జ. జాన్సన్

15. అర్థశాస్త్రం, ఓ వైపు సంపాదన గురించి భావన, మరోవైపున మానవుని సంక్షేమం గురించి పరిశీలనలో ఓ భాగం అని భావించినవారు?

జ. మార్షల్

16. సంపద, సృష్టి, సంపద వనియోగం గురించి అధ్యయనం చేసే శాస్త్రమే అర్థశాస్త్రం అన్నది?

జ. ఆడమ్ స్మిత్

17 సమాజంలోని ప్రజలందరి విజ్ఞానాన్ని, నైపుణ్యాలను కార్యకలాపాలను, పెంచే ప్రక్రియను మానవ వనరుల అభివృద్ధి అన్నది?

జ. హార్బిసన్ మరియు మేయర్స్‌లు

## వయోజన విద్య, భావన, లక్ష్యాలు

16. వయోజన విద్య కార్యక్రమం ఏ వయసు వారికి వర్తిస్తుంది?

జ. 15-35 సంవత్సరాలు

17. దేశంలో మొట్టమొదట అక్షరాస్యత సాధించిన పట్టణం?

జ. కొట్టాయం(కేరళ)

18. 2001 జనాభా లెక్కల ప్రకారం మనదేశంలో అక్షరాస్యత శాతం?

జ. 65.38 శాతం

19. కేంద్ర ప్రభుత్వం భారతదేశంలో నిరక్షరాస్యత నిర్మూలన కోసం జాతీయ అక్షరాస్యత ఉద్యమ కార్యక్రమాలను ప్రారంభించిన సంవత్సరం?

జ. 1986 మే 5

20. ఐక్యరాజ్యసమితి ప్రపంచ అక్షరాస్యత సంవత్సరం ప్రకటించిన సంవత్సరం?

జ. 1990

21. మనదేశంలో పురుషుల అక్షరాస్యత శాతం?

జ. 75.96 శాతం

22. సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమం ఎంత కాలవ్యవధిలో రెండు దశల్లో అమలు చేస్తున్నారు?

జ. 1 సంవత్సరంలో

23. వయోజన విద్యలో, ఆంధ్ర మహిళ సభ హైదరాబాద్‌లో ఏర్పాటైన సంవత్సరం?

జ. 1937

## జనాభా విద్య

20. జనాభా విద్యకు సంబంధించిన కథలు, వ్యాసాలు, పద్యాలు వంటివి పాఠ్య పుస్తకాల్లో ఏ భాషలో

చేర్చి జనాభా విద్య బోధించేది?

జ. మాతృభాషా, ప్రాంతీయ భాషా, హిందీ, ఇంగ్లిష్

21. ఆరోగ్య దినోత్సవం, ధరిత్రి దినోత్సవం, జనాభా దినోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించేది?

జ. పాఠశాలల్లో

## ప్రజాస్వామ్యం

1. ప్రజాస్వామ్యం అనే తెలుగు పదం దేని నుంచి గ్రహించారు?

జ. Democracy అనే ఇంగ్లిష్ పదం

2. Demos, Krotos అనే ఏ భాషా పదాల కలయిక వల్ల Democracy అనే మాట ఏర్పడింది?

జ. గ్రీకు

3. అధికారాన్ని ప్రతి ఒక్కరూ పంచుకునే విధానమే ప్రజాస్వామ్యం అని పేర్కొన్నవారు?

జ. సీలే

4. రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాల్లోని ఏ ఆర్టికల్ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను తెలుపుతుంది ?

జ. 45వ ఆర్టికల్

5. అందరికీ సమాన విద్యావకాశాలు కల్పించాలని సూచించిన కమిషన్?

జ. సెకండరీ విద్యా కమిషన్

6. సమాన విద్యావకాశాలను కల్పించిన నిబంధన?

జ. 15

7. రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాల్లోని ఏ ఆర్టికల్ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను పేర్కొంది?

జ. 45

8. ఏ ఆర్టికల్ ప్రకారం అన్నీ మైనర్టీల వారు తమ కిష్టమైన విద్యా సంస్థలను స్థాపించుకొని నిర్వహించుకునే హక్కు కలిగి ఉంటారు?

జ. 30(1)

9. విద్యాసంస్థల్లో మతబోధన చేయరాదని ముఖ్యంగా ప్రభుత్వ ధనసాయంతో నడుస్తున్న విద్యాలయాల్లో విద్యార్థులను మత సంబంధమైన ప్రార్థనలకు హాజరుకావాలని బలవంతపెట్టకూడదని తెలిపే నిబంధన?

జ. 28(3)

10. ఏ నిబంధన ప్రకారం, స్త్రీలు, పిల్లల అభివృద్ధికి ప్రభుత్వం ఏ చర్యలనైనా తీసుకోవచ్చు?

జ. 15(3)

11. కొఠారి కమిషన్ ప్రారంభమైన సంవత్సరం?

జ. 1964–66

12. ఏ నిబంధన ప్రకారం గిరిజనులకు విద్యా అభివృద్ధి కల్పించారు?

జ. 46

13. బడి మొహం చూడని, బడి మానుకున్న 9–14 సంవత్సరాల మధ్య బాలబాలికల కోసం అనియత విద్యా కార్యక్రమాన్ని ఎన్నో ప్రణాళిక ప్రకారం అమలు జరుపుతున్నారు?

జ. ఆరో ప్రణాళిక

14. కేంద్ర ప్రభుత్వం విద్యావ్యాప్తికి డి.పి.ఇ.పి. కార్యక్రమాన్ని ఎప్పుడు ప్రారంభించింది?

జ. 1994

15. ఓట్ల ద్వారా తమ సర్వసత్తాక ఇచ్ఛను, వ్యక్తపరుస్తూ మొత్తం ప్రజలే రాజ్యాన్ని పరిపాలించడం ప్రజాస్వామ్యం అవుతుంది అని పేర్కొన్నవారు?

జ. బ్రైస్

## కౌమార విద్య

1. కౌమార విద్య ఏ దశ మధ్య ఉంటుంది?

జ. బాల్యదశ– వయోజన దశ

2. ఒత్తిడి, కలత, జగడాలతో కూడుకున్న దశని కౌమారం అని పేర్కొన్న వారు?

జ. స్టాన్లీ హాల్

3. ప్రజలు తమ ఆరోగ్యాన్ని ఎలా పరిరక్షించుకోవాలి, ఎలాంటి అలవాట్లు పాటించాలి, ఎలా అంటువ్యాధుల నుంచి కాపాడుకోవాలి వంటి అంశాలను శాస్త్రీయ పద్ధతి ద్వారా తెలియజేసేది?

జ. ఆరోగ్య విద్య

4. మన రాజ్యాంగం పురుషులతో సమానంగా మహిళలకు అన్ని విషయాల్లో హక్కులు కల్పించడమే కాకుండా స్త్రీ, పురుష భేదం వివక్ష చూపకుండా మహిళలలకు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా అధికారాలను కల్పించడాన్ని ఏమంటారు?

జ. మహిళా సాధికారత

5. నిత్యజీవిత అవసరాలను, సమస్యలను, ప్రతిభావంతంగా ఎదుర్కొనేందుకు, కావాల్సిన సామర్థ్యం, సర్దుబాటు గుణం, సత్ప్రవర్తనకు సంబంధించిన నైపుణ్యాలను ఎలా పిలుస్తారు?

జ. జీవన నైపుణ్యాలు

6. ఇతరుల భావనలు, బాధలు, అనుభవాల గురించి వారి స్థానంలో ఉండి ఆలోచించే స్వభావం?

జ. సహానుభూతి

7. ఒడుదుడుకులతో ఒత్తిడి, కలత, జగడాలతో కూడుకున్న దశను ఏమని పిలుస్తారు?

జ. కౌమార దశ

## సమైక్య విద్య

1. బలాలు, బలహీనతతో సంబంధం లేకుండా ఓ పాఠశాలలోని విద్యార్థులందరు పాఠశాల సముదాయంలో భాగం కావడాన్ని ఏమంటారు?

జ. సహిత విద్య

2. బుద్ధి మాంద్యత అనేది?

జ. మెదడుకు సంబంధించిన క్షీణత

3. అల్పబుద్ధుల ప్రజ్ఞాలబ్ధి?

జ. 50 – 70 I.Q. ల మధ్య ఉంటుంది.

4. రిహబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చట్టం ఏర్పడిన సంవత్సరం?

జ. 1992

5. థైరాయిడ్ గ్రంథి సరిగ్గా అభివృద్ధి చెందకపోవడం వల్ల కలిగే వ్యాధి?

జ. క్రిటినిజమ్

6. ఓ వ్యక్తి మానసిక ఎదుగుదలను స్తంభింపజేసి వయస్సు తగ్గ తెలివిలేనిలక్షణాన్ని ప్రదర్శింపజేసేది ?

జ. బుద్ధిమాంద్యం

7. వికలాంగుల చట్టం ఏర్పడిన సంవత్సరం?

జ. 1995

8. క్రోమోసోమ్‌ల అపసవ్యత వల్ల వచ్చే మానసిక వైకల్యం?

జ. డౌన్ సిండ్రోమ్

9. సాంకేతికీకరణ అంటే?

జ. విద్యార్థికి కీలక విషయాన్ని అందిస్తూ భౌతికంగా మార్గదర్శకత్వాన్ని నిర్దేశించడం

10. డిస్‌లెక్సియా అంటే?
జ. పఠన సంబంధ వైకల్యం

11. డిస్-కాల్కులియా అంటే?
జ. గణిత సంబంధమైన వైకల్యం

12. అపరివర్తన వినికిడి లోపం అంటే?
జ. మందులు, శస్త్రచికిత్స, ముందు జాగ్రత్త ద్వారా తగ్గించలేనిది.

13. మొట్టమొదట అంధుల పాఠశాల స్థాపించిన సంవత్సరం?
జ. 1787

14. చట్ట బద్ధంగా అంధత్వం పరిగణించేది?
జ. 20/200 దృష్టి సామర్థ్యం

15. తెలియకుండానే, తల, కాళ్లు, చేతులు కదిలే స్థితి?
జ. ఎథిటోసిస్

16. సమతాస్థితి, కండరాల సమన్వయం ఉండని స్థితి?
జ. గతిలోపం

17. ఒకే వ్యక్తిలో ఒకటి లేదా అంతకంటే అంగవైకల్యాలు ఉంటే?
జ. బహుళ అంగవైకల్యం అంటారు.

18. బహుళ అంగవైకల్యాలు ఉన్న పిల్లల గురించి వివరించే చట్టం?
జ. PWD Act 1995

19. అంగవైకల్యానికి కారణాలు ?
జ. 3 1) జనన పూర్వకారణాలు 2) జనన సమయకారణాలు 3) జననాంతర కారణాలు

20. దృష్టి క్షేత్రం అంటే?
జ. సాధారణ దృష్టి ఉన్న వ్యక్తి తన రెండు కళ్లతో ఎదురుగా ఉన్న ప్రదేశాన్ని $180^0$పరిధిలో చూస్తాడు

## ప్రపంచీకరణ

1. దేశాల మధ్య దూరం తగ్గిపోవడం, ఎల్లలు చెరిగిపోవడం, సాంకేతిక పరిజ్ఞానం, సమాచారం, ఆలోచనలు, వర్తక, వ్యాపార రంగాల్లో ముందంజ వేయడం అనేది ?
జ. ప్రపంచీకరణ

2. ప్రపంచీకరణలో అత్యంత కీలకమైన సూత్రం?

జ. కలపడం

3. భిన్న సంస్కృతులు కలిగిన దేశాలు, ఒకే రకమైన సంస్కృతిని అలవర్చుకోవడం అనేది?

జ. ప్రపంచీకరణ వల్ల

4. విద్య- ప్రపంచీకరణ వల్ల కలిగే ప్రయోజనం?

జ. ఆర్థిక పరిస్థితితోపాటు విద్య మెరుగు పడుతుంది

5. సరళీకరణ విధానాన్ని పి.వి. నరసింహారావు ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?

జ. 1991 జూలై 24

6. విద్యా సరళీకరణ వల్ల కలిగే లాభం?

జ. విద్యారంగంలో క్వాలిటీ పెరుగుతుంది.

విదేశీ సంస్థలు రావడం వల్ల విలువలు పెరుగుతాయి.

వృత్తివిద్య, సాంకేతిక విద్య చాలా మందికి అందుబాటులో ఉంటుంది.

7. మూలధార విద్య వల్ల విద్యార్థుల్లో కలిగే ప్రయోజనం?

జ. విద్యార్థుల్లో శాస్త్రీయ, సాంస్కృతిక, దృక్పథాన్ని కల్గిస్తుంది.

## సర్వశిక్షా అభియాన్

1. సర్వశిక్ష అభియాన్ లక్ష్యం?

జ. 2010 నాటికి బడిఈడు బాలబాలికలందరూ పాఠశాలల్లో ఉండేట్లు చూడడం

2. కేంద్ర ప్రభుత్వం 2001లో ప్రవేశపెట్టిన పథకం?

జ. సర్వశిక్షా అభియాన్

3. సర్వశిక్షా అభియాన్‌లో బాలబాలికలకు ఉచిత నిర్బంధవిద్యను అందించడానికి నిర్ధారించిన వయసు?

జ. 6-14 సంవత్సరాలు

4. ప్రాథమిక స్థాయిలో బాలికల విద్యకోసం ఏర్పాటు చేసిన జాతీయ కార్యక్రమం?

జ. NPEGEL

5. NPEGEL లక్ష్యం?

జ. 6-14 సంవత్సరాల వయసు ఉన్న బాలికల నమోదు పెంచడం

## విలువల విద్య

1. మనుషుల జీవిత ఆదర్శాలే విలువలని అన్నది?

జ. కె.సి.బట్టానే

2. మంచి, చెడుల మధ్య తారతమ్యాన్ని తెలిపేది విలువ అన్నది?

జ. చార్లెస్ మెరిస్

3. నీతివంతమైన పాలన, స్వేచ్ఛ, సమానత్వం, వంటివి ఏ విలువలను సూచిస్తాయి?

జ. రాజకీయ విలువలు

4. సత్యం, న్యాయం, కరుణ వంటివి వేటిని సూచిస్తాయి?

జ. నైతిక విలువలు

5. సాంఘిక న్యాయం, సోదరభావం, సహకారం, సామాజిక సేవ, సహకారం తెలిపే విలువలు?

జ. సామాజిక విలువలు

6. చిత్రలేఖనం, నాట్యం, కళలు, సంగీతం వంటివి తెలిపే విలువలు?

జ. సౌందర్య విలువలు

## మధ్యాహ్న భోజన పథకం

1. మన దేశంలో మొట్ట మొదట మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేసిన రాష్ట్రం?

జ. ఉత్తర ప్రదేశ్

2. సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టాలని తీర్పునిచ్చిన సంవత్సరం?

జ. నవంబర్ 2004

3. మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంవత్సరం?

జ. జనవరి 1, 2005

4. KGBV పాఠశాలల ప్రారంభక సంవత్సరం?

జ. ఆగస్టు 14-2005

5. బడిమానివేసిన, ఇంకా బడిలో చేరని SC, ST, OBC ఇతర మైనార్టీ తరగతుల బాలికలకు అందుబాటులో గుణాత్మక విద్యను అందించే అవాస పాఠశాలలు?

జ. కస్తూరీబా గాంధీ బాలికా విద్యాలయాలు(KGBV)

6. KGBV లో బాలికలకు కల్పించే సౌకర్యాలు?

జ. 1) ఆవాస విద్యాభ్యాసన 2) ప్రతినెల ప్రతి బాలికకు రూ. 750- నిర్వహణ ఖర్చు

3) ప్రతినెల బాలికకు రూ. 50(Pocket Money)

4) ఉచిత యూనిఫాం, Text Books, Note Books

5) నిరంతర ఉపాధ్యాయుల బోధన, పర్యవేక్షణ, మూల్యాంకనం

## జనశాల కార్యక్రమం

1. జనశాల అంటే?

జ. సమాజ పాఠశాల

2. జనశాల కార్యక్రమం ముఖ్య ఉద్దేశం?

జ. ప్రభావవంతమైన పాఠశాల నిర్వహణలో సమాజ భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేయడం

3. ఆంధ్రప్రదేశ్ రూరల్ పావర్టీ ప్రాజెక్టు ప్రారంభించిన సంవత్సరం?

జ. 20-2-2003

## ఏకలవ్య ప్రాజెక్ట్

1. ఏకలవ్య ప్రాజెక్ట్ ప్రారంభించిన సంవత్సరం?

జ. 1972

2. ఏకలవ్య ప్రాజెక్ట్ ప్రారంభించిన రాష్ట్రం

జ. మధ్య ప్రదేశ్ రాష్ట్రీయ మాధ్యమిక్ శిక్ష అభియాన్(RMSA)

3. 8-10 తరగతుల్లో ఉన్నత విద్యా ప్రమాణాలు అభివృద్ధి చేయడానికి లక్ష్యంగా ఏర్పాటు చేసిన సంస్థ?

జ. RMSA

4. 11వ పంచవర్ష ప్రణాళికలో RMSA కు కేటాయించిన మొత్తం?

జ. 20,120 కోట్లు

## సక్సెస్ స్కూల్స్

1. సి.బి.ఎస్.సి. సిలబస్‌తో సమానంగా ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్కూల్స్?

జ. సక్సెస్ స్కూల్స్

2. సైన్స్, గణితం, ఇంగ్లీష్‌కు ప్రత్యేక ప్రాముఖ్యతనిచ్చే పాఠశాలలు?

జ. సక్సెస్ స్కూల్స్

SAKSHI